బడిబాట పకడ్బందీగా నిర్వహించాలి : ఎంఈఓ

నవతెలంగాణ-పెద్దవూర



వచ్చే విద్యా సంవత్సరంలో బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి తరిరాము సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల ప్రగతి పాఠశాల గ్రేడింగ్ వచ్చే విద్యా సంవత్సరంలో కూడా అదే గ్రేడింగ్ కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం మంచిగా పని చేసిన ప్రధానోపాధ్యాయులందరిని అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

కేటీఆర్‌ను కలిసిన చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సోమవారం హైదరాబాద్ నంది నగర్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీ రజ తోత్సవ వేడుకల బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు.

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- ఏప్రిల్ 19 తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ

ప్రభుత్వం ఎన్నికల్లో జీపీ కార్మికులకు ఇచ్చినహామీలను



నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఈ నెల 19వ తేదీ తర్వాత ఎప్పుడైనా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్లనున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం నల్గొండ మండలం స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ ఖాద్రి, ఎంపీడీవో వెంకట్ రెడ్డి లకు కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన కానుంచి అనేక పర్యాయాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశామని అయినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోగా జటిలమవుతున్నాయని విధిలేని పరిస్థితిలో కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని అన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని హర్వత కలిగిన బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని అన్నారు. దశల వారి పోరాటాలలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే కలెక్టరేట్ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల గ్రామపంచాయతీతో సంబంధం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్ యూనియన్ జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఇరిగి ఎల్లేష్ యూనియన్ మండల నాయకులు వడ్డేగాని యాదయ్య, చింతకింది భద్రయ్య, కె సైదమ్మ, పోలే బిక్షం, గోవర్ధన చారి, పోలే నాగమణి, ఎస్.కె సమీనా, బోగరి సైదులు, మేకల నరసింహ, ముత్తయ్య, యాదయ్య, సాయికుమార్, రమేష్, పెరిక అంజమ్మ, లక్ష్మయ్య, భీమయ్య, సుధాకర్ ,ఈశ్వర్, మహేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను



పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసును ఎంపీడీవో శేషగిరి శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నాంపల్లి : పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి



చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీవో కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరీ వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో జీపీవర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పల్లెటి హరికృష్ణ, నాగిళ్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, సహాయ కార్యదర్శి గణేష్,మరియమ్మ అరుణ, ఉషయ్య, లక్ష్మయ్య, సభ్యులు అబ్బరలీ జువికిలాల్, బాల్కోటి అంజయ్య, సాయిలు, సైదమ్మ సులోచన ఈరమ్మ చంద్రయ్య సాయమ్మ,రాములు, రవి తేజ పాల్గొన్నారు.

పెద్దవూర : పంచాయతీ కార్మికుల వేతనం బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులుఎస్కే భాషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల



ప్రజాపరిషత్ కార్యాలయం లో ఇన్‌చార్జి ఎంపీడీఓ హఫీజ్ ఖాన్ కు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు మంగారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎంపీడీవో మున్నయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సల్వాజు రామలింగాచారి,జిపి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఊరి పక్క లింగయ్య,మైలారం నరసింహ,జిల్లా



అమృత,పెరుమాండ్ల మంజుల,కటికల భారతమ్మ,గిరి అలివేలు,పోతరాజు కృష్ణయ్య,ఒంపు ముత్తమ్మ,ఎడ్ల రమణమ్మ,గ్యార దుర్గమ్మ,శిరసాల లక్ష్మయ్య,చిరసాల రామచంద్రం,మైలారం యాదమ్మతదితరులు,పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం మండల



పరిషత్ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఐదారు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 19 తర్వాత సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎప్పుడైనా సమ్మెకు దిగవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్వాయి సైదులు, షేక్ పాషా, ఈట మారయ్య, తక్కలపల్లి ప్రసాద్, పెద్దమాం మట్టయ్య పాల్గొన్నారు.

నల్లగొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని



వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని సీఐటీయూతిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు తిప్పర్తి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపిఓ జానయ్య కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, నాయకులు మైనం మల్లయ్య పత్తెపురం సైదులు, చిట్టిమల్ల బిక్షం ,చంద్రయ్య శివ , కె.యాదయ్య, సామేలు , వెంకటమ్మ ,పద్మ ,వెంకమ్మ ,బుజ్జమ్మ, మార్తమ్మ ,అర్జయ్య కల్పన, పరశురాములు, హిమం, వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో జాప్యం వద్దు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు.తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై సమీక్షించారు. టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు.ప్రజావాణిలో 92 మంది నుండి దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ హక్కుల కోసం...
పోరాడిన యోధుడు బీటీ రణదీవే

- రణదీవే స్ఫూర్తితో దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం
- నారి ఐలయ్య ,సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జీవితాంతం కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన యోధుడు కామ్రేడ్ బీటీ రణదీవే అని ఆయన స్ఫూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. దొడ్డి కొమరయ్య భవన్ లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కార్మికోద్యమ నాయకులు బీటీ రణదీవే మహారాష్ట్రలో టెక్స్‌టైల్ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. యజమానులకు అనుకూలంగా ఉమ్మడి కార్మిక సంఘంలో పనిచేయడం సాధ్యం కానీ స్థితిలో 1970లో ఐక్యత పోరాటమ అనే నినాదంతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఏర్పడిందన్నారు. సీఐటీయూ మొట్టమొదటి అధ్యక్షులుగా ఎన్నికయ్యారని అన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు ధార దత్తం చేస్తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని ఐక్యంగా నిలబెట్టడమే కార్మిక వర్గాన్ని ఒక వర్గం గా ఐక్యం చేయడమే కామ్రేడ్ బి టి రణదివే కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు జరిగే సామాజిక న్యాయ సాధన వారోత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి,ఎంవిఎస్ ట్రస్ట్ ఆర్గనైజర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, ఆ సంఘం జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్,పి వినోద్ కుమార్,ఇరిగి ఎల్లేష్,పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఆర్థిక సమస్యలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. సాగర్ ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం... హిల్ కాలని చెందిన నెల్లం శ్రీనివాసరావు నీటిపారుదల శాఖ విభాగంలో డిండిలో పనిచేస్తున్నారు. ఆయనకు కొంతకాలంగా అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడటంతో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుని భార్య విజయశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- డీఎస్పీ రాజశేఖర రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డీఎస్పీ రక్తదాతలకు అభినందనలు తెలిపి, మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్‌కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

27న బహిరంగ సభను విజయవంతం చేయండి

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చలో వరంగల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. 25 ఏళ్ల బీఆర్ఎస్ ప్రస్థానంలో 14 ఏండ్లు అనేక పోరాటాలు చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశాడని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాడన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 6 నుండి మే 5 వరకు ఆంక్షలు విధించారన్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కి మాత్రం అనుమతులు ఇవ్వడం లేదన్నారు ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని, ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నకిరేకల్ కేతేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్, నాయకులు సిలువేరు ప్రభాకర్, గొర్ల వీరయ్య, పెండం సదానందం, రాచకొండ శ్రవణ్, సామ శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకన్న, బోయిల కిషోర్, యానాల లింగారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.



పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు

- డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న

నవతెలంగాణ- చండూరు

రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న అన్నారు. చండూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కస్తాల గ్రామంలోని రైతు వేదికలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేడ్ – ఏ ధాన్యానికి క్వింటా రూ. 2302, గ్రేడ్ – బీ ధాన్యానికి క్వింటారూ. 2300 మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ జ్యోతిర్మయి ,ఎంపీడీఓ బండారు యాదగిరి, డిప్యూటీ తహసిల్దార్ నిర్మల, మండల వ్యవసాయ అధికారి చంద్రిక , ఏఈఓ భార్గవి , సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం,మొగుదాల దశరథ,బనావత్ ఘూంసి రామ్ ,సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి, పి.పి.సి ఇంచార్జీ భూతరాజు ఫణీంద్ర కుమార్ , సిబ్బంది, మాజీ ఎంపీటీసీ నాతాల వనజ విష్ణు వర్ధన్ ,మాజీ ఉప సర్పంచ్ ఉరుగుండ్ల వెంకన్న ,పంగ రామకృష్ణ ,పందిరి రాధ ,మేకల సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సేవలను విస్తృతపరచండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలకు అందించే సేవలను విస్తృతపరచాలని మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కోరారు. సోమవారం నకిరేకల్ శివారులోని లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఖమ్మం, నల్గొండ జిల్లాల గవర్నర్ గా ఎన్నికైన రేపాల మదన్ మోహన్, వైస్ డిస్టిక్ గవర్నర్‌లుగా ఎన్నికైన కేవీ ప్రసాద్, కే సతీష్ కుమార్ సన్మాన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రేపా ల సతీష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్ రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి యల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. ప్రకాష్ రావు, నవ్య క్లబ్ ప్రతినిధులు రఘునమ్మ, రమాదేవి, ప్రతినిధులు ఎర్ర శంభు లింగారెడ్డి, డి. సూర్య కుమార్, డాక్టర్ వీరబ్రహ్మం, శివకోటి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని రూరల్ పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో ఒక లారీ అధిక ఇసుక లోడ్‌తో వెళ్తూ పెట్రోలింగ్ సిబ్బందిని చూసి అతివేగంగా వెళ్తుండడంతో లారీని ఆపి తనిఖీ చేశారు. డిండి మండలం బొగ్గులదోన్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బత్తుల రాజు వద్ద ఇసుక లోడ్‌కు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి లారీతోపాటు డ్రైవర్ రాజుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మీసేవ కేంద్రాల లైసెన్సులు రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పనిచేయని మీసేవ కేంద్రాల లైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి విన్నవించారు సోమవారం గ్రీవెన్స్ డే లో నకిరేకల్ లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మీసేవ కేంద్రాల సమస్యలను విన్నవించారు. అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న కేంద్రాలను, నిరంతరం మూసి ఉంచే కేంద్రాల లైసెన్సులను రద్దు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వివిధ పార్టీల నాయకులు లోకపోయిన రమణ, పల్ల శ్రీనివాస్, అప్పం అంజయ్య, నాగరాజు, తండు నాగరాజు, సైదులు, వేణు, వనం అంజయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి వరం



- కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున రావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున రావు అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో కోలపూడి యోహాను ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న భైరవ వెంకయ్యకు రూ.60 వేల చెక్కును పంపిణీ చేసి మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతివారు సీఎం సహాయ నిధిని ఉపయోగించుకోవాలని అన్నారు. రాజీవ్‌ఆరోగ్య భీమా పథకం కింద పది లక్షల, వరకు వివిధ హాస్పిటల్‌లో వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద వారికి ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు,, మామిడి అశోక్ కోలపూడి ప్రవీణ్ కోలపూడి కాంతయ్య, నిఖిల్ మొవ్వబాబు నరేష్ ఎడవల్లి వీరబాబు ఏసు అంతటి నరసయ్య మనోజ్ జగదీష్ రాధా, జ్యోతి ,కాంతమ్మ, రోజమ్మ ,చిన్న పార్వతి వెంకమ్మ కమల, సువార్త వరమ్మ మాధరాణి,విజయ రాణి నిర్మల పద్మ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి డిస్పెన్సర్ బహూకరణ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండలంలోని మక్తా కొత్తగూడెం గ్రామానికి చెందిన బద్దం ప్రవీణ్ రెడ్డి ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్‌కు మంచినీటి డిస్పెన్సర్‌ను బుధవారం బహూకరించగా ఆత్మకూర్ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం లింగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మంచినీటికి ఇబ్బందిగా కలగకుండా వాటర్ డిస్పెన్సర్ ను బహూకరించినందుకు బద్దం ప్రవీణ్ రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దస్తగిరి హెడ్ కానిస్టేబుల్ సైరెడ్డి వీరారెడ్డి, మోహన్ ,లింగయ్య కానిస్టేబుళ్లు నరేష్ మధు రెడ్డి, నవీన్ రెడ్డి ఉన్నారు.

పచ్చిధాన్యం అమ్మకానికే ఆసక్తి !



- నేటికీ ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- మార్కెట్లలో వర్షభయం.. తప్పని రోజులతరబడి ఎదురుచూపులు
- వ్యయప్రయాసల దృష్ట్యా పచ్చిధాన్యం అమ్మకాలకే రైతులు మొగ్గు
- ధాన్యం ఎండబెడితె దండగే అంటూ.. కల్లాల్లోనే అమ్మకాలు

నవతెలంగాణ-మునగాల

పచ్చి ధాన్యాన్ని అమ్ముకునేందుకే రైతులు ఆశక్తి చూపిస్తున్నారు. మండలంలో నేటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. అయినా రైతులు మాత్రం కేంద్రాల కోసం ఏ మాత్రం ఎదుచూడటం లేదు. ఈ వేసంగిలో కూడా సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు ఐదు వందల బోనస్ ఇస్తామని ప్రకటించింది. కొంత మందిని మినహాయిస్తే అత్యధికంగా రైతులు ఐదు వందల బోనస్‌కు ఆశపడని పరిస్థితి కనిపిస్తుంది. కోనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. ధాన్యంలో తేమశాతం లేకుండా ఆరబెట్టాలి. పచ్చి ధాన్యం నేలపైన ఆరదీసేందుకు ప్లాస్టిక్ పట్టాలు కూలీలు కావాలి. తాలు మట్టి పెల్లలు బెరుకులు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలి. ఇంత చేసినా సమయానికి ధాన్యం కాంటాలు కావు. రోజుల తరబడి పడిగాపులు కాయవల్సి వస్తుంది. అదే సమయంలో అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసిపోతే ఎండిపోయే వరకు ఆరదీయాలి. మబ్బులు పడితే ధాన్యం పోగులు చేసి తడవ కుండా పట్టాలు కప్పాలి. ఈ పనులన్ని రైతుకు చాల కష్టంతో కూడు కున్నవి. ఈ బాధలు పడలేక రైతులు నేరుగా పచ్చి ధాన్యాన్నే ప్రయివేటు వ్యాపారులకు, మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. ఆరబెట్టిన వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 2320రూపాయలు అందిస్తుంది. ఇంచుమించుగా పచ్చి ధాన్యానికి కూడా అదే ధరవస్తుంది. పచ్చిధాన్యం అమ్మితే రై తుకు తూకంలో కూడా కల్సి రావటంతో రైతులు ప్రయివేటు వ్యాపా రులకే విక్రయించేందు కే ముందు కొస్తున్నారు. ఇటీవలి కాలంలో స న్న రకాల వరి ధాన్యాలకు మంచి ధరలు పలుకుతున్నాయి.దీంతో ఈ వేసంగిలో కూడా రైతులు అ త్యధికంగా సన్న రకాల సాగునే చేపట్టారు.మండలం పరధిలో ఎన్నెస్పీ కాల్వ కింద 2వేల 425 ఎకరాలు. మునగాల, గణపవరం, కొక్కిరేణి, బరాఖత్ గూడెం, ఆకు పాముల ఎత్తిపోతల పధకాల కింద సుమారు 6వేల ఎకరాలు, నాన్ ఆయకట్టు గ్రామాల్లో బోర్లు బావుల కింద సుమారుగా 4వేల ఎకరా ల్లో రైతులు వరి పంటలు వేశారు. ఇప్పటికే వరి కల్లాలు సగానికి పై గానే పూర్తి అయ్యాయి. మరో పది రోజుల్లో వరి నూర్పిడి పూర్తయ్యో అవకాశం వుంది.

తెరుచుకోని కోనుగోలు కేంద్రాలు..

బోనస్ కోసం ఎవరైనా కొంత మంది రైతులు కోనుగోలు కేంద్రాల్లో అమ్మాలనుకున్నా అవి ఇంత వరకు తెరుచుకోలేదు. కేంద్రాల ఏర్పాటు వుంటుందా లేదా అనే అనుమా న పడుతున్నారు.ఇంత వరకు స రైన సమచారం లేదు.మండలం లో కోనుగోలు కేంద్రాలను తెరిచేం దుకు నిర్వాహకులు ముందుకు రావటం లేదని తెల్సింది. అత్యధి కంగా రైతులు పచ్చి ధాన్యాన్నే అ మ్ముకుంటున్నారని నిర్వాహకులు అధికారుల దృష్టికి తెస్తున్నట్లు స మాచారం.సెంటర్ కు కనీసం 10 వేల క్వింటాల ధాన్యం వస్తేనే గిట్టు బాటు అవుతుందనే వాదనలు వి నిపిస్తున్నాయి.సాదా సీదాగా ధా న్యం వస్తే మెయింటెనెన్స్ ఖర్చు లు కూడా ఎల్లవని నిర్వాహకులు బాధపడుతున్నారు.సెంటర్ ని ఏ ర్పాటు చేయాలంటే సొసైటీలు. వి బికే లు ముందుగా పెట్టుబడులు పెట్టాలి.సరే ఇంత చేసినా సెంటర్ల కు ధాన్యం వచ్చేది అనుమానమే నని నిర్వాహకులు గుబులు పడు తున్నారు.వానాకాలం లో కూడా ఒకటి రెండు సెంటర్లు మాత్రమే ధాన్యం సేకరించగలిగాయి.మిగిలి న సెంటర్ల లో నామ మాత్రం గానే ధాన్యం సేకరణ జరిగింది.వానాకా లంలో మండలం లో పిఎసిఎస్ ద్వారా ఐదు ఐకెపి సెంటర్లు మూ డు మొత్తం 8కేంద్రాలను ఏర్పాటు చేశారు.అతి కష్టం మీద ఐదు సెం టర్లు మాత్రమే నడిశాయి.మూడు సెంటర్ల లో అసలు ధాన్య సేకరణే జరగలేదు.మునగాల పిఎసిఎస్ ద్వారా10303 క్వింటాలు.తాడు వాయి పిఎసిఎస్ ద్వారా 2388 క్వింటాలు, మునగాల ఐకెపి ద్వార 6500 క్వింటాలు, నర్సింహుల గూడెం ఐకెపి ద్వారా 5200 క్వింటాలు, నేలమర్రి ఐకెపి ద్వారా కేవలం 600క్వింటాల ధాన్యం సేకరణలే జరిగాయి. మొత్తంగా వానాకాలంలో 24 వేల 991 క్వింటాల ధాన్యమే సెంటర్లకు వచ్చింది. దీంతో యాసంగిలో సెంటర్లకు ధాన్యం రాక మీద అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



ప్రస్తుతం ఈ యాసంగిలో ఒక్క మునగాల పిఎసిఎస్ ద్వారనే ధాన్యం సేకరణ జరిగే అవకాశం వున్నట్లు తెల్సింది. అది కూడా ఇంత వరకు ఓపెన్ కాలేదు. ఈ సెంటర్‌లో కొంత మంది రైతులు ధాన్యం ఆరబోసుకొని కాంటాల కోసం ఎదురు చూస్తున్నట్లు తెల్సింది. ఆకుపాముల పిఎసిఎస్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆశక్తి చూపటం లేదని సమాచారం. గత మూడు సీజన్లుగా ఈ సెంటర్ కు ధాన్యం రాకపోవడంతో సెంటర్ ఏర్పాటుకు నిర్వాహకులు ఆశక్తి చూపటం లేదు. తాడువాయి పిఎసిఎస్‌లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా సంఘ సిఇఒ, కంప్యూటర్ ఆపరేటర్, స్టాప్ అసిస్టెంట్లను జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో ధాన్యం కోనుగోళ్లపై రైతులు అనుమానపడుతున్నారు. ఇంకా కొక్కిరేణి సొసైటిలో వానాకాలం గింజ కూడా కొనలేదు. ప్రస్తుతం ఈ సెంటర్ ఏర్పాటు చేస్తామని అంటున్నారు. మునగాల, నర్సింహులగూడెం, నేలమర్రిలో ఐకెపి సెంటర్లు ఓపెన్ చేస్తారా లేదా అనే అనుమానాలు వెంటాడుతున్నాయి. మండలంలో ధాన్యం కోనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు నిర్వాహకులతో సమావేశం నిర్వహించి రెండు వారాలు కావస్తుంది. అయితే సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు మిల్లుల కేటాయింపు ట్రాన్స్ పోర్టు పూర్తి కాలేదు. ఈ కారణంగానే ధాన్యం కోనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చోటు చేసుకుంటున్నట్లు సమాచారం. కనీసం ఐదు వేల క్వింటాల ధాన్యం రాని సెంటర్లను ఓపెన్ చేయాల్సిన అవసరం లేదనే ఆలోచనలో జిల్లా అధికారులు వున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ యాసంగిలో బరాఖత్ గూడెం మినహా మిగిలిన అన్ని కేంద్రాలు ఓపెన్ కానెట్లే కనిపిస్తోంది.

ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం

- పూజలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి సురేఖ దంపతులు

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం స్థానిక బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టాభిషేక మహోత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కుడపు శ్రీనివాసు, సోమ సుమన్, షీలా శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా యలమంచమ్మ జాతర

నవతెలంగాణ-తుంగతుర్తి



గ్రామ దేవతల పండుగలతో ప్రజల్లో ఐకమత్యం పెరుగుతుందని, గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రెండు రోజుల నుంచి యాదవసంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యాదవుల ఆరాధ్య దైవమైన యలమంచమ్మ పండుగకు హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల పండుగలతో ప్రజల్లో మానసిక ప్రశాంతత సోదర భావం ఏర్పడుతుందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా పండుగలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా యలమంచమ్మ తల్లి బేరీలకు రూ.10000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సంప్రదాయ నృత్యాలు చేస్తున్న మహిళలు, యువకులతో కలిసి ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ, బండపల్లి సాగర్ గౌడ్,గాజుల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, జెట్టి సోమయ్య, మాదరబోయిన రవి, నాలబాల సంతోష్, భయ్య గణేష్, బండపల్లి మహేష్ పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి



యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన కందుకూరి సౌమిల్, కొమ్ము దేవదానం పుట్టగొడుగుల పెంపకానికి ఏర్పాటు చేసిన షెడ్డును ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల అనిల్, కొండరాజు, చింటు, పాండు పాల్గొన్నారు.

సమ్మర్ అవసరాల దృష్ట్యా చర్యలు: డీఈ

నవతెలంగాణ-చిలుకూరు



రానున్న సమ్మర్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు నిర్మిస్తున్నామని హుజూర్నగర్ డీఈ వెంకట కృష్ణయ్య అన్నారు. సోమవారం మండలంలోని బేతవోల్ గ్రామ సబ్ స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొన్ని అనివార్య కారణాల వలన ఇబ్బందులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఇబ్బందులన్నీ మండల ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. ఏ ఈ చెప్పిన విధంగా సమ్మర్లో విద్యుత్ నియంత్రణ పెంచామన్నారు. అదేవిధంగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఒక 19 త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఒక 5, 63 కెవిఎ ట్రాన్స్ఫార్మర్లు ఒక రెండు ఇప్పటికే నిర్మాణం చేయడం జరిగినదిన్నారు. కొత్తగా ఒక తొమ్మిది సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు కూడా ప్రపోజల్స్ పంపించామన్నారు. వీటిలో 9 ట్రాన్స్ఫార్మర్లు ఈ రెండు మూడు రోజులలో నిర్మాణం చేస్తామన్నారు. అలాగే బేతవోలు సబ్ స్టేషన్ లో 5 ఎంయుఏ ట్రాన్స్ఫారాన్ని 8 ఎంయుఏగా మార్చడం జరిగిందన్నారు. బేతవోల్ సబ్ స్టేషన్ పరిధిలో అగ్రికల్చర్ మిక్సర్ ఫీడర్‌గా ఉండడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం కోసం బేతవోల్ సబ్‌స్టేషన్ సపరేట్ చేయడానికి సపరేట్ లైన్ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ను33/11కెవి మంజూరు చేయించడం జరిగినది వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. సమ్మర్‌లో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు ఉన్న సమస్యను మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు సబ్ ఇంజనీర్ పరుశరాములు ఎస్ ఎల్ ఐ విజయ్ కుమార్ ఎల్ ఐ ధర్మారావు లైన్ మ్యాన్ కుంట వెంకటేశ్వర్లు చిలుకూరు లైన్మెన్ బాబురావు బేతవోలు మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య వివిధ రంగాలలో ఉన్న కరెంటు ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకుర్ ఎస్



మండలంలోని కందగట్ల గ్రామంలో మంగల్ తండా రైతు ఉత్పత్తి దారుల సేవ సంఘం దొడ్డు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలి అని తెలియజేశారు.రైతులు తమ కళ్ళం లో వడ్లు అరబోసుకొని కొనుగోలు కేంద్రం కి తీసుకురావాలి అని ,తేమ 17శాతం వుండేలా నాణ్యత ప్రమాణాలు పాటించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య , ఏఈఓ శివకుమార్ రైతులు శంకర్, వెంకన్న మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌కు సన్మానం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్సొజు చామంతి నరేష్‌లను సోమవారం వారి నివాసంలో తిరుమలగిరి వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు దుండిగుల యాదగిరి, విజయ్, రాజు తదితర వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మకూరు ఎస్, నెమ్మికల్, రామోజీ తండా, రామన్నగూడెం, మిడ్తనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పిఏసిఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దివ్య, సహకార సంఘం డైరెక్టర్లు భద్రాచారి రైతులు పాల్గొన్నారు.

వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పణ

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ రా మ న వ మి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవానికి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించారు. సోమవారం స్థానిక సీతారామపురంలో గల శ్రీ కార్యసిద్ధి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణం కోసం వాసవి క్లబ్ కోశాధికారి లకుమారపు పద్మజ నివాసం నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాల బియ్యము, పువ్వులు, పండ్లు, పసుపు కుంకుమలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనిత అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, సెక్రటరీ పాలవరపు భవాని, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరి కవిత, చల్ల భారతి, గోసేవ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, సంధ్య, పబ్బతి పద్మావతి వాసవి వనితలు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సిహెచ్ బాలకృష్ణ అన్నారు. మన ఇసుక మన వాహనంలో నడుపుతున్న ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేశారు. డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్సు ఉండాలని సూచించారు.

'సన్నబియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం'



నవతెలంగాణ-కోదాడటౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పేద బడుగు బలహీన వర్గాల అందరి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి బాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తోట శ్రీను, హనుమంతరావు, కంపాటి శ్రీనివాస్, కాళిదాసు వెంకటరత్నం, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, కొవ్వూరి వెంకట్రావు, యాకోబు, కంబాల ప్రసాద్, కొమ్ము వెంకటేష్, సన్నీరు మురళి, చింతలపాటి శేఖర్, పొనుగోటి సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనం పెరుగుదల 2శాతమేనా ?



- ఉపాధి కూలి రూ.7 మాత్రమే పెంచడం కూలీలను అవమానించడమే
- ఎంపీకు పెంచుకున్నట్లు కూలీలకు మూడవ వంతు వేతనాలు పెంచాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట ఉపాధ్యక్షులు బి. ప్రసాద్

నవతెలంగాణ-కోదాడటౌన్

ఆహార వస్తువుల ధరలు 11శాతం, నిరుద్యోగం రేటు ఏడు శాతం పెరిగిందని చెప్పిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పక్కనపెట్టి ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఏడు రూపాయలకు పెంచడం గ్రామీణ పేదలను అవమానించడమే అవుతుందని, పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు ఉపాధి కూలీల వేతనాన్ని కూడా సవరించి అదే మాదిరి పెంచాలని, ఆహార ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 11 శాతం పెరిగితే కూలీల వేతనాలను రెండు శాతానికి పెంచడం భారతదేశం సిగ్గుపడే అంశం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడలోని సుందరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్‌కు ముఖ్య అతిధిగా ఆయనహాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.26,000 లను అమలు చేయాలని చెప్పిన డైరెక్షన్ కూడా పార్లమెంట్ పరిగణలో తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తున్నట్లు రోజు కూలి రూ.800లకు పెంచాలని డిమాండ్ చేశారు. 2022-25 మధ్య గోవాలో గరిష్టంగా 10.56శాతం వేతనం పెరిగి 400 రూపాయలకు చేరిందని అదే కాలంలో ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో 3.02 శాతానికి మాత్రమే వేతనం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో 300 రూపాయల నుండి 307 రూపాయలకు మాత్రమే పెరిగిందన్నారు. తక్షణమే కూలీలకు కనీస వేతనాన్ని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని, పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షత న జరిగిన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా నాయకులు మిట్టకడుపుల ముత్యాలు, బి.స్వరాజ్యం,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు పులుసు సత్యం, పోషన బోయిన హుస్సేన్, సిరికోండ శీను, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నారసాని వెంకటేశ్వర్లు, దోసపాటి బిక్షం, గుడిగె ధనుంజయ్ గౌడ్, జంపాల స్వరాజ్యం, షేక్ సైదా హుస్సేన్, బత్తుల రవి, పులసరి వెంకట ముత్యం, ఆరే రామకృష్ణారెడ్డి, ముత్తయ్య, శీగా శ్రీను, చెన్న బోయిన వీరయ్య, జి. శీను తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈనెల 12న అనంతగిరి మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆయన పెన్‌పహాడ్ మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, గీతా పరివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తోట్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఖమ్మం పాటి రాముతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. దేశం మొత్తంలో అత్యంత దయనీయ స్థితిలో జీవించేది ఉపాధి కూలీలు మాత్రమేనని, వారికి జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదని ఇటీవల కాలంలో కేవలం 7 రూపాయల కూలి పెంచి ఉపాధి కూలీలను అవమానపరిచారని వారు అన్నారు. ఉపాధి కూలీలు పని చేసే చోట అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని ఇంటి వద్ద నుంచి పని ప్రదేశానికి ప్రయాణం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారికి అవసరమైన పనిముట్లు నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు మరియు ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధలను మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు వారు తెలిపారు. 12న అనంతగిరిలో జరిగే మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మోతె

లైన్స్ క్లబ్ సూర్యాపేట కంటి వైద్యశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో సోమవారం రోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 120 మంది కేంద్రానికి హాజరు కాగా 30 మంది రోగులను లైన్స్ క్లబ్ సూర్యాపేట కంటి వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్పందన సభ్యులు ఉన్నం సత్యనారాయణ గుంటగండ్ల ముపేందర్ రెడ్డి దండ వెంకట్ రెడ్డి ఎస్.కె అహ్మద్ ఆలీ జోన్ చైర్ పర్సన్ టి.లక్ష్మీకాంత రెడ్డి లైన్స్ క్లబ్ సూర్యాపేట సూపరింటెండెంట్ బంగారి స్వాతి పాల్గొన్నారు.



బాబా ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత మజీద్ బాబా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పట్టణంలోని స్థానిక బాహేర్‌పేట్‌లో ఈరపాక నర్సింహా ఆధ్వర్యంలో బాబా ఇన్‌ఫ్రా డెవలపర్స్ (క్రిస్టల్‌టౌన్ షిప్) అధినేత ఎం.ఎ. మజీద్‌బాబా జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు.ముందుగా అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్య యూత్ సభ్యులు డాక్టర్ భారీ, క్రాంతిరెడ్డి, బింగి నరేష్ , పట్టణ నాయకులు పాల్గొన్నారు.

లయిన్స్ క్లబ్ అధ్యక్షులుగా బోయ గాలయ్య

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట లయిన్స్ క్లబ్ అధ్యక్షులుగా బోయ గాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం మండల కేంద్రంలో లయిన్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లయిన్స్ క్లబ్ నూతన కమిటీని లయిన్స్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం ఇంద్ర సేనారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా నూల సిద్ధప్ప వ్యవహరించారు.ప్రధాన కార్య దర్శిగా డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు, కోశాధికారిగా ఎండి ఉస్మాన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ అధ్యక్షులు యాపాల కృష్ణారెడ్డి, జోనల్ క్లబ్ సభ్యులు ఎస్.సంజీవరెడ్డి, సభ్యులు గుత్తా నర్సింహారెడ్డి,కళ్లెంఅనంతరెడ్డి,బొడ్డువెంకటేష్, అనువర్ధాదేవి, గంట్ల నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పేరుకుపోయిన ప్రజాసమస్యలను పరిష్కరిస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పూర్తి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు మండలకేంద్రంలో సోమవారం రైల్వే గేట్ అండర్‌పాస్ నిర్మాణపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆలేరు రైల్వేగేట్ అండర్‌పాసు నిర్మాణపనులకు ఎక్కువ చొరవ తీసుకుని పనిచేస్తున్నటు తెలిపారు.ఆరేండ్ల నుండి పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయన్నారు.మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కారణంగా, పనులలో కొంత జాప్యం జరిగిందన్నారు. 13 కోట్ల రూపాయల వ్యయంతో పనులను వేగవంతం చేశామన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు పైన అండర్‌పాస్‌పనులను 10 రోజులలో పునరుద్ధరిస్తామన్నారు అండర్‌పాస్ పనులు పూర్తి చేసి మణిహారంల తీర్చిదిద్దుతామన్నారు. పట్టణంలో మంచినీటి సమస్యను తీర్చామని, ట్యాంకులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.మున్సిపల్ భవనం నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు.పట్టణంలో పేరుకుపోయిన పనులన్ని పూర్తి చేస్తామన్నారు. ఉగాది పండుగ నుండి పేద ప్రజలకు సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తామని, పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రతి కుటుంబంలో నిత్యం పండుగ వాతావరణం చూడాలని సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. నెలకొందని, దళితవాడలలో, ఎస్టీ తండాలలో సహపంక్తి భోజనాలు చేస్తున్నామని తెలియజేశారు. రేవంత్ రెడ్డికి , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బారీకేడ్లు ఏర్పాటు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని మార్కండేయనగర్, ప్రకాష్‌నగర్ కాలనీలలో రోడ్డు కు ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా సోమవారం టీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తడక రమేష్ ఆర్థికసాయంతో బారీకేడ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు నిలువుగా మారిన మార్కండేయనగర్, ప్రకాష్ నగర్‌కాలనీ ప్రమాదాలు నివారించడానికి టీఆర్ ఫౌండేషన్ ముందు కొచ్చిందన్నారు. బారీకేడ్ల ఏర్పాటు పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు , కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కార్మిక సంఘం డైరెక్టర్లు గుండు రాజేశ్వరి, గుర్రంహేమలత నాయకులు కూరపాటిబాబు, కూరపాటి వెంకటేష్, జోగు శ్రీనివాస్, పెండెం పాండు, గుండు నవీన్, రుద్ర చంద్రప్రకాష్, టీఆర్ యువసేన అధ్యక్షుడు వలందాస్ ప్రవీణ్, బోగ నర్సింహ, మైల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు.ఈ విషయమై సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమ సమస్యలు పరిష్కరించాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుకూలంగా అనుకూలంగా వేతనాలు పెంచాలని, టీచర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, టీచర్లకు రూ.5 లక్షలు, ఆయాలకు రూ.2 లక్షల చొప్పున ఇవ్వాలని అనేకపోరాటాలు చేశామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీటీచర్లు, ఆయాల పట్ల నిర్లక్ష్యవైఖరి ఎందుకని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్‌రమాకుమారి, నాయకులు చంద్రకళ, లలిత, లక్ష్మీ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

అడ్డగూడూరు మండలపరిధిలోని జానకిపురం, చిర్రగూడూర్ గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలుకేంద్రాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవవారం ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోని విక్ర యించుకుని మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం జానకిపురం గ్రామానికి చెందిన సన్న బియ్యం లబ్దిదారుడు అంబటి రామచంద్రు కుటుం బాన్ని సందర్శించి,వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగాచారి, పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి,బాలెంలవిద్యాసాగర్, పాశం సత్య నారాయణ, కోటవిద్యాసాగర్‌రెడ్డి,కేసారపు శ్రీనివాసరెడ్డి, బాలెంల సైదులు, మందులసోమన్న, సమ్మయ్య శ్రీను, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మండలంలోని చీమలకొండూరు గ్రామ పరిధిలో గల బెజ్జాల లక్ష్మయ్య ఫౌండేషన్ వయోవృద్ధుల ఆశ్రమంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి, జిల్లా వైద్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరోగ్యం, వివిధ చట్టాలు, న్యాయ సహాయ టోల్ ఫ్రీ నెంబర్ 15100 మొదలగు అంశాలపై చీమాలకొండూరులో ని బెజ్జాల లక్ష్మయ్య ఫౌండేషన్ వయో వృద్ధుల ఆశ్రమములోని వయోవృద్ధులకు అవగాహన కల్పించారు.డా. జయశ్రీ, డా.మూల్యాంక, నర్సింగ్ స్టాఫ్ సేవలందించారు.ఈ కార్యక్రమంలో సహాయక న్యాయ సహాయ న్యాయవాది కె.ప్రకాష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఉపాధ్యాక్షులు బాలాజీ, జిల్లా న్యాయ సేవాసంస్థ సభ్యులు జంపాల అంజయ్య, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ సభ్యులు ఎం.బాలేశ్వర్, ఆశ్రమం నిర్వాహకులు బెజ్జాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి..వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలో మీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహి స్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్,మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి అన్నారు. సోమవారం ఎస్ఐ చేతుల మీదుగా సైకిల్‌యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనగంటి గణేష్, మైసోళ్ల నరేందర్, నల్లగంంటి సాయి, అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.



రజకులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి పాలకులు సహకరించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేశ్

నవతెలంగాణ-రామన్నపేట

బ్రతక వృత్తిదారులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఇలా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి ఎదుగుదలకు, అభివృద్ధికి పాలకులు సహకరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కొండూరు శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 8న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సదస్సుకు రజక వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి 78 ఏండ్లవుతున్నా రజకులు ఇంకా అన్ని రంగాలలో వెనుకబడే ఉన్నారని తెలిపారు.బీసీ కమిషన్ల రిపోర్టు తెలియజేసిన కూడా పాలకవర్గాలు రజకుల అభివృద్ధిని పక్కన పెడుతూ మాటలతో మోసగిస్తున్నారని పేర్కొన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచిన రజకుల వృత్తి నిర్వహణ ప్రతి జిల్లాకు రూ.10కోట్ల నిధులు అదేవిధంగా ప్రతి వృత్తిదారుడికి రూ.10 లక్షల రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ పథకం తదితరుల హామీ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి లింగయ్య, వడ్లకొండ రమేష్, కొండూరు శంకర్, పొన్నఉప్పలయ్య, మండల నాయకులు నడిగోటి రమేష్, దామెర నరసింహ, నాంపల్లి భిక్షపతి, అక్కనపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



వరి పంటకు కనీసం మద్దతుధర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో వరి పంటకు ప్రకటించబడిన కనీస మద్దతు ధర పోస్టర్‌ను కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహంగా కింటాకు రూ.500 బోనస్‌ను ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభరాణి, మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా పంచాయతీ అధికారి సునంధ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా సహకార సంస్థ అధికారులు శ్రీధర్, సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య పాల్గొన్నారు.

రాజపేట వాసి సాధనకు డాక్టరేట్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు చిన్నం శ్రీశైలం మనుమరాలు చిన్నం సాధన డాక్టరేట్ పట్టా పొందారు. సోమవారం రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు. 2019 బ్యాచ్‌కు చెందిన చిన్నంసాధన చిన్నం వెంకటరమణ పుష్పలతల రెండవకూతురు హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో బీడీఎస్ పూర్తిచేసుకుని సజ్జనార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందినట్లు చెప్పారు. మరో రెండేండ్ల పాటు పీజీ పూర్తి చేసి రాజపేట మండల ప్రజలకు పేదవారికి సేవనందించనున్నట్లు తన తండ్రి, తాతల ఆశయ సాధన కోసం తన డాక్టర్ వృత్తిని కొనసాగించినట్లు చెప్పారు. డాక్టరేట్ పట్టా పొందడం తన కెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పేదలకు, గ్రామీణ ప్రజలకు సేవచేసే భాగ్యం కలిగిందని చెప్పారు. సాధనను మండలంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ అభినందించారు.



కొనసాగుతున్న డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

ప్రయివేట్ కళాశాల అసోసియేషన్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రెటరీ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈనెల డిగ్రీ రెండవ విడత ప్రాక్టికల్ పరీక్షలు గ్రూప్ బి 7 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు జరగాల్సి ఉండగా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వలన డిగ్రీ రెండు, నాలుగువ, ఆరవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రయివేట్ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రెటరీ సాయికృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మూడేండ్లుగా కళాశాలలకు రావాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్, విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. యాజమాన్యాలు కళాశాల నిర్వహణ లెక్చరర్ల వేతనాలు చెల్లించడానికి అప్పులు చేశాయని ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని ఈనెల 2 నుంచి అనగా గ్రూప్ ఏ ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరించినా.. ప్రభుత్వం నుండి స్పందన రాలేదన్నారు. ఈనెల 11న జరగాల్సిన థియరీ పరీక్షల వరకు కూడా అప్పటికి ప్రభుత్వం స్పందించకున్నట్లయితే ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న థియరీ పరీక్షలనూ బహిష్కరిస్తామని హెచ్చరించారు.వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసి పరీక్షలు సజావుగా సాగిలా చూడాలన్నారు.

బీమ్ యాత్రను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-భువనగిరి



మన తలరాతలు మార్చిన మహ నీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల వర్గాల వారిచే రోజువారి అంబేద్కర్ ఐడియాలజీ మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం రావాలని బర్రె జహంగీర్ మున్సిపల్ చైర్మన్ కోరారు. సోమవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 9 వ వార్డు సింగన్నగూడెం,11 వ వార్డులోని బొమ్మాయిపల్లి దళిత కాలనీలలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 05 నుండి 14వ తేది అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్‌మాదిగ, బొంతల నర్సింగ్‌రావు,నిలిగొండ సంపత్,నిలిగొండ శివ,దొనకొండ నర్సిహ్మా, దాసరి మధు, దాసరినరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరిస్వామి, చిలువేరు రమేష్,కుర్రం పోచలు,దాసరి జైపాల్,బర్రె ప్రసాద్ పాల్గొన్నారు.



నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు పల్లపు రవి నానమ్మ పల్లపు రత్నమ్మ(82) మృతి చెందడంతో సోమవారం ఆమె భౌతికకాయాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, జెల్ల వెంకటేష్, మొహమ్మద్ రెహాన్, మొహమ్మద్ నాసర్, మహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్, మోటే రమేష్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, మోటే మహేష్, లవణంసాయి, అలకుంట్ల రాజు, నోముల చిరంజీవి, చిత్తరంజన్ దాస్ మున్ని తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో ఇటీవల మరణించిన ఇటుకల ఎల్లమ్మ కూతురులైన అండాలు, సంతోష, కవితలకు బీఆర్ఎస్ నాయకులు సామల వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మచ్చ కృష్ణ, మధిర వినోదు, గుమ్ముల గణేష్, మధిర యాదగిరి, జట్ట నరసింహ , చిందం పాపులు ,గుమ్ముల సత్తయ్య, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కుక్కలు బెడదను నివారించాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామాలలో కుక్కలబెడదను తొలగించి, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని, వేసవిలో నీటి ఎద్దడి దృష్ట్యా నీటితొట్లు ఏర్పాటు చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు.సోమవారం జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గొర్ల కాపరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం భువనగిరి ఎంపీడీఓ కార్యాలయంలో సూపరెంటెంట్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గొర్రెల మేకలపెంపకం దారులకు గ్రామంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వభూములలో గొర్ల షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.సీజన్‌లో వచ్చే రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని కోరారు. గొర్రెల మేకలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ చేయాలని, జీవో నెంబర్ 559, 1016 ప్రకారం ప్రభుత్వ చెరువుశిఖం భూములలో తుమ్మచెట్లను ఉచితంగా మేపుకోవడానికి జీవో ఉందన్నారు.జీవోను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అమ్మతల్లి టీకాలను వెంటనే వేయించాలని, వీధికుక్కలు, దొంగతనాల నుంచి గొర్ల కాపర్లను కాపాడాలని, గొర్రెల మంద వద్ద పోలీస్ పెట్రోలింగ్ సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెంపకందారులకు ప్రభుత్వ బీమా రూ.10 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి పాక జహంగీర్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దేపురం బాలనర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు మల్లెబోయిన రాజలింగం, చందుపట్ల సొసైటీ అధ్యక్షులు చిన్నంబాలేశ్వర్, తోటకూర అశోక్, మండల కమిటీ సభ్యులు మేడబోయిన యాదగిరి, మల్లెబోయిన కృష్ణ, మేకలశ్రీశైలం,గొర్లకాపరుల సంఘం సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



అంగన్వాడీలో వైద్య పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో నేత్ర, మానసిక పరీక్షలను భువనగిరి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిల్పిని సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన కంటి అద్దాలు ఇస్తామని, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా జాతీయ ఆరోగ్య మిషన్ రూపొందించిన రెండు కార్యక్రమాలు నేటి నుంచి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రారంభంకానున్నాయని తెలిపారు. చిన్నారులకు నేత్ర, మానసికపరీక్షలు నిర్వహించనున్నారు.రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కె) ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారు. నేత్ర సమస్యలను గుర్తించిన వారికి కంటి అద్దాలు అందిస్తామని తెలిపారు.చూపు, మెల్లకన్ను, కార్నియా తదితర సమస్యలకు బోధన ఆస్పత్రుల్లో చికిత్సలు అందిస్తామని, చిన్నారుల్లో మానసికస్థాయిని అంచనా వేయడానికి సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజెబులిటీస్ సహకారంతో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యుల బృందం, నేత్ర వైద్యసహాయకురాలు గాయత్రి, పల్లె దవాఖాన డాక్టర్ మురళీమోహన్ వసుధ, సురేష్‌కుమార్, ఆశాలు లింగమ్మ లక్ష్మీ, శోభ పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల14 నుంచి 20 వరకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్ కోరారు. సోమవారం భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.డ్రగ్స్, గంజాయి వద్దు.. మన ఆరోగ్యం ముద్దు, ఆన్‌లైన్ బెట్టింగులు వద్దు..మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూరి నాగరాజు, ప్రశాంత్, సురేష్, ఉపేందర్ ,మహేష్, రాములు పాల్గొన్నారు.



పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూఅదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 38, మున్సిపాలిటీ 7, జిల్లా పంచాయతీ శాఖ 7, వైద్య శాఖ 2, సర్వే ల్యాండ్స్, విద్య, వ్యవసాయ, హౌసింగ్, లీడ్ బ్యాంకు, శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయని తెలిపారు. అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



'మాంటిస్సోరి'లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-రాజపేట

హాస్యంతో, అభినందనలతో, చిన్న చిన్న క్యాప్స్ గౌన్లతో ఆనందం నిండిన హృదయం తో గ్రాడ్యుయేషన్ డే ఎల్‌కేజీ 5వ తరగతి పిల్లలు గ్రాడ్యు యేషన్‌డేను మాంటిస్సోరి హై స్కూల్‌లో సోమ వారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం చిన్నారుల విద్య జీవితంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలిచి, తమ మొదటి పాఠశాల అధ్యా యానికి వీడ్కోలు పలికి, భవిష్యత్తు వైపు మొదటి అడుగు వేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు గర్వకారణమైన క్షణాన్ని చూచేందుకు వచ్చారు. పిల్లలు వేదికపైకి వచ్చి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆకట్టుకునే విధంగా పాటలు, నాట్యాలు చిన్న చిన్న ప్రసంగాలతో తల్లిదండ్రులను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ కరస్పాండెంట్ దశరథగౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అమ్మనబోలు ,అక్కినపల్లి ,పల్లె పహాడ్ ,బెండల్‌పహాడ్, షాపల్లి ,జువ్విగూడెం, తొండల్‌వాయి, నెమ్మాని గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు, ఈ క్షార్య క్రమములో తహసీల్దార్ వెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కేసు నమోదు



నవతెలంగాణ - చండూరు

పలుచోట్ల బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఐదు గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. సోమవారం స్పెషల్ డ్రైవ్ లో బాగంగా 11 నెంబర్ ప్లేట్ లేని బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మధ్య సేవించడం చట్టరీత్య నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలవ్యాప్తంగా ఉన్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 259 లోని 331 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు, భూమిలేని పేదలందరికీ సాగు భూమిని పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముత్తిరెడ్డిగూడెంలో ఆపార్టీ గ్రామ శాఖ సమావేశం శాఖ సభ్యురాలు కొండ హైమావతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు దళితులు, గిరిజనులు, వెనకబడ్డ తరగతులకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవాలంటే భూమి కీలకమన్నారు.భూమి ఉన్న ప్రతి కుటుంబం చాలా గౌరవంగా జీవిస్తున్నారని, ఆపద కాలంలో కూడా అన్ని విధాలా ఉపయోగపడుతుందన్నారు. కొంతకాలంగా ఫామ్ హౌజ్ ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో, పరిశ్రమల పేరుతో వందలాది ఎకరాల భూమిని కొంతమంది దక్కించుకుంటున్నారని విమర్శించారు.ఆనాడు సీలింగ్ చట్టం తెచ్చి ఒక్కొక్కరికి తాను తన కుటుంబం దున్నుకొని జీవించడానికి సరిపడా



భూమి ఉండాలని చెప్తే ఈనాడు ఈ పాలకులు కొత్త కొత్త జీవోలతో మళ్లీ నయా భూస్వాములను సృష్టిస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గసభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖా కార్యదర్శి కూకుట్ల కృష్ణ, శాఖ సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహనీయుల మహాత్మ జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను తేది: 11.04.2025 రోజున ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని రెవెన్యూ అదనపుకలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ముందుగా వివిధసంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహనీయుల జయంతి ఉత్సవాలను జిల్లాలో ఏప్రిల్ మాసం ఒక పండుగవాతావరణంలో నిర్వహించాలని, దానికి బీసీ కుల సంఘాలే కాకుండా అన్ని కులాల వారు పాల్గొని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు.ఏప్రిల్ 11న భువనగిరి కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద శానిటేషన్, రంగులతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తదుపరి రెవెన్యూ అదనపు కలెక్టర్ సంఘ ంనాయకులకు వివరిస్తూ ప్రభుత్వం నిరుద్యోగ భృతి కింద యువకులకు రాజీవ్ యువవికాసం పథకం ప్రవేశ పెట్టినందున తమ



తమ పరిధిలో తెలియని వారికి పథకం గురించి తెలియజేసి దరఖాస్తు చేయించి ప్రభుత్వం అందించే రాయితీ పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం గడువు ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించిందన్నారు.ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల సంక్షేమఅభివృద్ధి అధికారి వసంతకుమారి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, కులసంఘం నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలకేంద్రంలో సోమవారం శ్రీరామ నవమి సందర్భంగా ఎమ్మెల్యే



జయవీర్‌రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలస్థాయి ఎడ్ల పందాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందాల పోటీదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలవాలని అన్నారు. ఈ ఎడ్ల పందాలకు నల్గొండ, పల్నాడు, బాపట్ల గుంటూరు, జిల్లాల నుంచి 8 జతల ఎడ్లు పందాలలో పాల్గొన్నాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శంకర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి , మాజీ ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి ,చంద్రారెడ్డి ,లాలు నాయక్ ,బద్దెల వెంకన్న పాండు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం

నవతెలంగాణ -నకిరేకల్

మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాటికల్ రోడ్డు లో గల లయన్స్ క్లబ్ వృద్ధుల ఆశ్రమంలో మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యవర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఓగోడు హెల్త్ సెంటర్ డాక్టర్స్ ఈ క్యాంపులో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బి.ప్రకాష్ రావు, మంగా సైదులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పారాలీగల్ వాలంటీర్లు, న్యాయ సేవా కమిటీ సిబ్బంది సుజాత, పోలీస్ బృందం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గన్నీ బ్యాగులు తక్కువగా ఉంటే వెంటనే ఆర్డర్ పెట్టాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ఏపిఎం నర్సింహా , దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి , నాయకులు శాగం పెద్దిరెడ్డి , చంద్రారెడ్డి , లాలు నాయక్ ,బద్దెల వెంకన్న పాండు నాయక్ రైతులు పాల్గొన్నారు.

8 నుండి 22 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోనూ నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం -2025 కార్యక్రమాలను ఈ నెల 8 నుండి 22 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విధిగా నిర్వహించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను సోమవారం ఆదేశించారు. పోషణ పక్షం -2025 లో నిర్వహించవలసిన వివిధ రకాల కార్యక్రమాలను 4 ప్రతిపాదిత థీమ్ లుగా , నిర్వహించాలన్నారు.మొదటి 1000 రోజులపై దృష్టి సారించాలని, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పొందాలన్నారు. సిఎంఎం, ఎస్ఎస్ఎఫ్పి మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించాలని ఆమె అన్నారు.పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి మార్చేందుకు థీమ్ లను అనుసరించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపరచడం కోసం ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకువచ్చి జనచైతన్యం కలిగించాలని కోరారు. ఎప్పటిలాగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

నవతెలంగాణ- నార్కట్ పల్లి

మతిస్థితిమితం లేని మహిళ మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం మండలంలోని చెరువుగట్టు ఆర్చ్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గుర్తు తెలియని, మతి స్థిమితం సరిగా లేని యువతి బిక్షాటన చేస్తోంది. సుమారు 55ఏండ్ల వయస్సు ఉంటుంది. సరైన ఆహారం నీరు లేక ఎండ వేడికి తట్టుకోలేక మృతిచెందింది. అమే శరీరం పై ఎలాంటి గాయాలు లేవు అని చెరువుగట్టు గ్రామ కరోబార్ సతీష్ ఫిర్యాదు ఇవ్వగా నార్కట్‌పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

విశ్రాంత ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠం ట్రస్ట్ చెరువుగట్టు అధ్యక్షులు పోతు లపాటి అరుణ రామ లింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఉభయ రాష్ట్రాలకు చెందిన తెలుగు కవులు పాల్గొనగా నార్కట్ పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కవి, సమాజ సేవకుడు రాధారపు బిక్షపతిని ట్రస్ట్ వారు మెమెంటో సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు.

బుద్ధపూర్ణిమ మే 12న నాగార్జునసాగర్ వద్ద ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక ,రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి ఫోటిదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధ వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనంలలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు . ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్ధవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తుపై పోలీసులు తీసుకోవాల్సిన



చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్ లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తాగునీరు, దారి పొడవున పారిశు ధ్యం నిర్వహించాలన్నారు. ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం ,ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని,ఆహారం ,తాగునీరుతో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని పోలీసు అధికారులతో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల తోపాటు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడటౌన్

చత్తీస్గఢ్‌లో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్యలు పాల్గొని మాట్లాడారు. చత్తీస్గఢ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపాదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం వారిని హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజాసామిక వాదులు మేధావులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామారావు, అడ్వకేట్ ఊయల నర్సయ్య, టీపిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కోటయ్య, టీపిటీఎఫ్ నాయకులు పెద్ద స్వామి, మస్తాన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఎస్ పాపిరెడ్డి, ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, రైతుకూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, నాయిని వినయ్, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పి ఓ డబ్ల్యు నాయకురాలు సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

రైతులు వ్యవసాయ పనుల్లో ఎంతో శ్రమపడతారు. దానికి తగ్గట్టుగా అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఎంపిక చేసుకుంటే ఎంతో ఉత్తమమని హైవెజ్ సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ రవీందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలోని ముక్కాముల నరసింహ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై వెజ్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన అభిరామి హైబ్రిడ్ వరి విత్తనములను ముక్కాముల నరసింహ తన ఐదెకరాల పొలంలో ఒక్క కర్ర చొప్పున నాటు వేయడంతో ఆ ఒక్క కర్ర 40 పిలకలు పెట్టి, ఒక్కొక్క పిలకకి 250 నుంచి



300 వరి గింజలు వచ్చాయని తెలిపారు. తెగుళ్లను తట్టుకోవడంతోపాటు పురుగుల ఉధృతి కూడా అంతగా ఉండదని తెలిపారు. ప్రస్తుతం వరి కోత దశలో ఉందని, రైతులు వరిని ప్రత్యక్షంగా చూడడం కోసం ఈ వ్యవసాయ క్షేత్రంలోని ఈ అవగాహనా సదస్సు పెట్టామని తెలిపారు.రామన్నపేట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫర్టిలైజర్‌లో విత్తనాలు అందుబాటులో ఉంచామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ, సతీష్‌రెడ్డి, డీలర్ గంగుల వెంకారెడ్డి, రైతులు కే.నాగిరెడ్డి, కే .మల్లారెడ్డి, ముక్కాములనర్సింహ, ముక్కాముల మల్లయ్య, ఎండి.చాంద్, బ్రహ్మాచారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో రైల్వేగేట్ అండర్‌పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్‌పాస్ బ్రిడ్జిపనులను ప్రారంభించి,ప్రజాప్రభుత్వంలో పూర్తి చేశామన్నారు.దీంతో పాటు బీటీరోడ్డు పనులను ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలేరు వ్యవసాయమార్కెట్ కమిటీచైర్మెన్ అయినాల చైతన్య, డైరెక్టర్ యాదగిరి, ఎంఎ ఎజాజు, కే.వెంకటరాజు, ఎగిడి మల్లయ్య,



బాల్దే రాములు, ఎండి.జయినుద్దీన్, దూసరి విజయ్ పాల్గొన్నారు.

సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో కింద పలు సందర్భాలలో కేసులు నమోదైన 14 ద్వి చక్ర వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి తరలించడం జరిగిందని. సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలి అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో వాహన డాక్యుమెంట్లు చూపించుకుని తమ వాహనాలను తీసుకెళ్లాలని పేర్కొన్నారు. లేనియెడల 6 నెలల కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం వేయనున్నట్టు తెలిపారు. వాహనాలపూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్ బుక్,ట్విట్టర్ లో పొందుపర్చినట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం సంబంధిత అధికారులు మోటార్ ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు ఫోన్ నంబర్ 8712670170. సంప్రదించాలని పేర్కొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

ఎమ్మెల్యే మందుల సామేల్



నవ తెలంగాణ-మద్దిరాల

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం, పోలుమల్ల, గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యంలో అమ్ముకోవాలని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలకు, బి గ్రేడ్ ధాన్యానికి 2300, రూపాయలు అమ్ముకోవాలని సన్నధాన్యముకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలామల్లు యాదవ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్ అమీన్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనిషా రూహి, ఏపీఎం మైసయ్య, సీసీ రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నూతనకల్

నవతెలంగాణ దినపత్రికలో ఇటీవల ప్రచురించిన 'ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన ఎప్పుడో' అన్న కథనానికి స్పందించిన తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ సోమవారం మండల పరిధిలోని బిక్క హేమల తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇంటి నిర్మాణం చేసే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు గ్రామపంచాయతీలో 300 దరఖాస్తులు చేసుకోగా అర్హులైన 49 పంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందిరమ్మ కలలు కన్నా ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో కొనసాగుతుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పి ఎస్ సి ఎస్ చైర్పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల నాయకులు, వల్లమల్ల జయకర్ పన్నాల మల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి పాల్వాయి నాగరాజు, బంటు బద్రి తోనకనూరు సైదులు గౌడ్, మూడ్ మోహన్ నాయక్ గూగులోతు కృష్ణ నాయక్, బురెడ్డి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఎర్ర శ్రీకాంత్ మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-కోదాడ టౌన్

యర్రా శ్రీకాంత్ మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శ్రీకాంత్ మృతి పట్ల సోమవారం సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఫోటోకు పూలమాల వేసి జోహార్లు జోహార్లు అర్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేకమైన ఉద్యమాలు పోరాటాలు నిర్బంధాలు ఎదుర్కొని జైలు జీవితం గడిపి ప్రభుత్వాలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకొని తన ప్రాణం వదిలేంతవరకు సీపీఐ(ఎం)లోనే కొనసాగరన్నారు. తమిళనాడు రాష్ట్రం మధురైలోని సీపీఐ(ఎం) జాతీయ మహాసభలకి ప్రతినిధిగా ఖమ్మం నుంచి వెళ్లి మహాసభలోనే చనిపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, జిల్లా నాయకులు మేదరమెట్ల, కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగణుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పూసల బోయిన హుస్సేన్, దోసపాటి భిక్షం జంపాల స్వరాజ్యం, భక్తుల రవి, పులుసు సత్యం, ముత్తయ్య రామకృష్ణారెడ్డి నారసాని వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- కేతపల్లి

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలై, కాలు తెగిపడిన సంఘటన కేతేపల్లి మండలంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై ఇనుపాముల గ్రామ శివారులో ఏ ఎమ్మార్పీ కాలువ సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కంది కంటి అశోక్ (30) తన మోటారు బైక్ పై కేతపల్లి నుండి నకిరేకల్ కు వెళ్తున్నాడు. ఇనుపాముల గ్రామ శివారులోని ఏఎంఆర్‌పి కాలువ సమీపంలో తన మోటార్ బైక్ అదుపుతప్పి పక్కన చెట్టును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అశోకు కాలు తెగి పడింది. సంఘటన చూసిన వాహనదారులు 108 కాల్ చేసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రుని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివతేజ తెలిపారు.

అనాజిపురంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గాదపాక శంకర్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ గంధం నాగరాజు, జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి హరీష్, డాక్టర్ విజయ, కస్తూరి, సబిత, ప్రపులాదేవి, ఆశావర్కర్స్ పుష్ప, పద్మ గ్రామపంచాయతీ సిబ్బంది అండాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని నాయిన వాని కుంట తండా అంగన్వాడీ కేంద్రం లో సోమవారం చిన్నారులకుఅన్న ప్రాసన కార్యక్రమం అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలా మఅతం, గుడ్లు పంపిణీ చేస్తున్నామని పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల హాజరు, రికార్డుల నిర్వహణ, అంగన్వాడి టీచర్ నారాయణమ్మ పని తీరునుగ్రామస్తులు అభినందించి, సంతఅప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఆయా శౌరి,దివ్య, విజయ, తోల్చి, అమ్ములు, అంజలి, మల్లేశ్వరి, బిచ్చాలి, రాజేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



జనని స్వచ్ఛందసేవా సంస్థ, ఫౌండర్ కం చైర్మెన్ మైదం భాస్కర్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని గ్రంథాలయ అధికారి జంపయ్యకు సోమవారం ఆధ్యాత్మిక విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు పోటీపరీక్షలకు ఉప యోగపడే పుస్తకాలను, ప్రిపే రయ్యే అభ్య ర్థులంతా సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జనని సంస్థ మాజీ అధ్యక్షుడు జూకంటి సంపత్, ఉల్లోజు సురేష్, మైదం రాజేష్, బల్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాంబాబుతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 50 ఫిర్యాదులు అందాయని,శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం- ఆశాజనక భవిష్యత్తు" తల్లులు మరియు నవజాత శిశువులు ఆరోగ్యం, మనుగడను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యం గురించి ,గుడ్ హ్యాబిట్స్ పై ప్రజలకు తెలిసే విధంగా ప్రచార కార్య క్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. ప్రభుత్వం కూడా ప్రజాఆరోగ్యంపై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల ఉద్యోగుల కొరకు కలెక్టరేట్లో



హెల్త్ క్యాంపు నిర్వహించి అందరి ఆరోగ్య పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండాకాలం సందర్భంగా ఎండలు బాగా ఉన్నాయని అందరూ క్యాప్స్ ధరించాలని ఎక్కువగా ఫ్లూయిడ్స్ వాడాలని ఉద్యోగులు తమ వెంట వాటర్ బాటిల్స్ తప్పక ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, పనికి ఆహర పథకం జరిగే ప్రాంతాలలో కూలీలకు తప్పక త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామపాలన అధికారులుగా పనిచేయడానికి ఆసక్తి కలిగిన మాజీ విఆర్వోలు, వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ తెలిపారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, మొత్తం జిల్లాలో ఇప్పటివరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డిపిఓ 89, ఎంప్లాయిమెంట్ అధికారి 22 డిటిడిఓ 13 దరఖాస్తులు పోలీసు శాఖ వారి 52 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ,డి సి ఓ పద్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ ,ఫిషరీస్ అధికారి నాగులు నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- **తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు**

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ధాన్యం గింజ వెనుక రైతు చెమట చుక్కలు ఉన్నాయని వారిని మోసం చేయవద్దని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. బస్తా 40 కిలోల 700 గ్రాములు మాత్రమే తూకం వేయాలని సూచించారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం అన్నారు. రైతులు పండించిన వరి క్వింటాలు 'ఎ' గ్రేడ్ రకానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2320లు ఉందని తెలిపారు. బి గ్రేడ్ రకానికి రూ.2300లు మద్దతు ధర ఉందన్నారు. అదేవిధంగా



సన్న రకం ఒక క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం బోనస్ రూ.500లు ఇవ్వడం జరుగుతుందని రైతులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, నల్లు రామచంద్రారెడ్డి,వెలుగుపల్లి మాజీ ఎంపీటీసీ మట్టపల్లి కవిత కుమార్, ఏవో బాలకృష్ణ, తహసిల్దార్ దయానంద్, ఏపీఎం రాంబాబు, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యకర ఆరంభాలు -ఆశాజానాక భవితవ్యాలు

నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యకర అరంభాలు-ఆశాజన భవితవ్యాలు అనే నినాదంతో పనిచేస్తుందని డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ తెలిపారు. సోమవారం భువనగిరి వెటర్నరీ మీటింగ్ హాల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య అధికారులకు ,సూపర్వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి మూలస్థంభం తల్లి బిడ్డా ఆరోగ్యం నిజానికి వీరిద్దరిని ఒకే యూనిట్‌గా భావించాల్సి ఉంటుందన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల ప్రభుత్వాల, నైతికబాధ్యత మాత్రమే కాదు భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు. సమాన, సుస్థిర, సుసంపన్న కానీ, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా 3 లక్షలు మాతృమరణాలు,20 లక్షల నవజాత శిశు మరణాలు (పుట్టిన మొదటినెల లోపు) జరుగుతున్నాయన్నారు.మరో 20 లక్షల శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఏడు క్షణాలకు ఒక నివారించగల మాతా లేదా శిశు మరణం సంభవిస్తుందన్నారు. వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికినీ 2030 లోపు సాధించవలసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో ఎంతో వెనుకబడి ఉందన్నారు.జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. యశోద మాట్లాడుతూ ఒకే జాతి ముందుకు సాగాలంటే. ఆ జాతికి ప్రత్యుత్పత్తి ముఖ్యమన్నారు. ఈ ప్రాధమిక విధిలో ఒక స్త్రీ తన ప్రాణం కోల్పోవడానికి మించిన బాధాకరమైన విషయం మరొకటి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. శిల్పిని, జిల్లా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ప్రోగ్రాం అధికారి, డా. రామకృష్ణ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యశోధ, మాతాశిశు సంరక్షణ అధికారి డా. వీణ, జిల్లా శిక్షణ అధికారి డా. సుమన్‌కల్యాణ్, అసంక్రమిత వ్యాధుల నివారణధికారి వైద్యధికారులు వసంతకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్, సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్, సత్యవతి పాల్గొన్నారు.



నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాజపేట మండలంలోని బేగంపేట కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ కింద కాలువల కోసం బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 80 ఎకరాల భూమి ఇరిగేషన్ ఖాతాలో వెళ్లిపోయిందని, ఆరేండ్ల కింద ఈ భూమి రైతు ఖాతా నుండి భూమి ఇరిగేషన్ ఖాతాలకు వెళ్లిందని, రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలోగ్రామ రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశం, మూల పోచయ్య ,మూల మల్లేశం, ఓగ్గు కరుణాకర్, రైతులు పగడాల శివశంకర్, బిచ్చాల ప్రభాకర్, ఓరుగంటి లచ్చులు, ఓరుగంటి యాదగిరి, నీల ఉప్పలయ్య, రాగుల భిక్షపతి, మూర సత్తిరెడ్డి, నగరం కలమ్మ, ఓరుగంటి సత్తమ్మ, ఆకుల పద్మ, మూల రాములు, పోతరమైన సత్తయ్య, బోగ శ్రీను, బోడపట్ల యాదగిరితో పాటు సుమారు 25 మంది రైతులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని జీపీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కట్టంగూర్



తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వ ర్యంలో సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పోన్న అంజయ్య,కాసర్ల స్వప్న, పున్నంరాజు వెంకన్న, నర్సింగ్ శ్రీను, మేడి మైసయ్య, వినోద, ఎల్లమ్మ, గిరి, శంకర్ ఉన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

- **ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది: ఎస్పీ నరసింహ**

నవతెలంగాణ-సూర్యాపేట

రైతులు రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. కావున రైతులు గమనించి సహకరించాలని కోరారు. గత సంవత్సరం చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు ఒక యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై మరణించడం జరిగిందని పేర్కొన్నారు. తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికి గురై



మరణించారని తెలిపారు. సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారని ఎస్పి గుర్తు చేశారు. కొన్ని ప్రమాదాల్లో వ్యక్తులు గాయాలపాలయ్యారని పేర్కొన్నారు. ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దని కోరారు. కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలని పేర్కొన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-కట్టంగూరు

మండలంలో ఐకెపి, పీఏసీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు ఐకెపి ఆధ్వర్యంలో ఐటిపాముల, కట్టంగూర్, చెరువు అన్నారం, కురుమూర్తి, ముత్యాలమ్మ గూడెం, పరడ, మునుకుంట్ల ఈదులూరు, నారెగూడెం గ్రామాలలో, పిఏసిఎస్ ఆధ్వర్యంలో కలిమెర, దుగినెల్లి, బొల్లేపల్లి కట్టంగూరు, ఐటిపాముల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి



మాట్లాడారు. రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాలలో ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు శుభ్రం చేసి ఆరబెట్టుకొని తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి శేఖర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తహసీల్దార్ గగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మ, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏపీఓ కడెం రామ్మోహన్, ఏపిఎం కస్పరాజు సైదులు, సిసిలు కారింగ్ శంకర్, జిల్లా వెంకన్న సంఘ బంధం అధ్యక్షురాలు తాటిపాముల చైతన్య, అనిత, భవాని, సులోచన, నాగమణి, రెహనా, జ్యోతి, యాదమ్మ, అనిత ఉన్నారు.

సాగునీరు అందించలేని అసమర్థ మంత్రులు

- **మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

నవతెలంగాణ-కోదాడటౌన్

కాంగ్రెస్ మంత్రులు రైతాంగానికి సాగు నీరందించలేని అసమర్ధులని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం కోదాడలో తన నివాసంలో వరంగల్లో 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజా పాలన మరచి ముఖ్యమంత్రి మంత్రులు ఎవరికి వారు అందిన కాడికి దోచుకుంటూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని విమ ర్శించారు... ఫైలు కదలాలంటే 15నుంచి 20శాతం కమీషన్ ఇవ్వకపోతే మంత్రులు సంతకాలు పెట్టడం లేదని బహిరంగంగా కాంట్రాక్టర్లు నెత్తి నోరు బాదుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పటికీ సాగు మీరందించకపోవడం శోచనీయమన్నారు. జిల్లా మంత్రి ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్లో



27న జరగనున్న టిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభకు కోదాడ నుంచి భారీగా తరలి వచ్చేందుకు విద్యార్థి యువత పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్ కర్నిబండ సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు నర్సిరెడ్డి తోగరు రమేష్ జానకి చారి పట్టణ అధ్యక్షుడు నయీం చింత కవిత ఏలూరు వెంకటేశ్వరరావు కోలా ఉపేందర్ .శివాజీ .సంపేట ఉపేందర్ చంద్రం మేదర లలిత శివాజీ జనార్ధన్ ఇమ్రాన్ ఖాన్ శెట్టి సురేష్ నాయుడు కర్ల సుందర్రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎన్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బీబీనగర్



మండల కేంద్రంలో ఉన్న ఎంఎస్ఎన్ ఆర్గానిక్ రసయన పరిశ్రమ బీబీనగర్ పట్టణ అభివృద్ధికి కేటా యించాల్సిన సీఎస్ఆర్ ఫండ్‌ను ఎగ్గొడుతుందని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం నాడు స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ అభివృద్ధికి కేటాయించాల్సిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ఆర్ కింద గ్రామపంచాయతీకి రావాల్సిన నిధులు జమ చేయకుండా యాజమాన్యం తప్పించుకు తిరుగుతుందని ఆరోపించారు. సంబంధిత వివరాలను తెలుసుకోవడానికి సోమవారం సమా చారహక్కు చట్టం ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎండి. జాకీరుద్దీన్‌కు వివరాలు తెలియజేయాలని కోరారు. కంపెనీ కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామస్తులు సహకారంతో ప్రభుత్వంపై పోరాడుతామని తెలిపారు. పరిశ్రమ వెదజల్లుతున్న ఘాటైన వాసనతో కూడిన కాలుష్యం వల్ల బీబీనగర్ ప్రజలు అనారోగ్యం గురవుతున్నారని తెలిపారు.పరిశ్రమ పక్కనే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులకు అనేక ఇబ్బందులు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల్ వెంకట కిషన్‌రావు, పంజాల ఈశ్వర్‌గౌడ్,ఎండి కుతుబుద్దీన్, ముతోజు అశోక్‌చారి, మర్రి శ్రీకాంత్, పాల్గొన్నారు.

యువ కవి సామల ఫణికుమార్‌కు ఉగాది పురస్కారం

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల మండలంలోని తేరటుపల్లి గ్రామ యువ కవి సామల ఫణికుమార్‌కు సాహిత్య రంగంలో చేసిన విశిష్ట కృషికి గానూ శ్రీ విశ్వావసునామ ఉగాది పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతిలో విపంచి ఫౌండేషన్-తెలంగాణ వారు సోమవారం ఘనంగా ప్రదానం చేశారు. పురస్కార ప్రదాన కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, సలహాదారులు అందోజు నాగభూషణం, కూరెళ్ళ నరసింహచారి పాల్గొని ఫణికుమార్‌ను సత్కరించి, ప్రశంసించారు.

పోషణ పక్వాడ కార్యక్రమాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 8 నుంచి 22 వరకు అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ-2025 కార్యక్ర మాలను నిర్వ హించనున్నట్లు సీడీపీవో సీడీపీఓ మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలను సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు నాలుగు థీమ్‌లుగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్యక్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచినలను మెరుగుపరచడం కోసం పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకొచ్చి జనచైతన్యం కల్పించాలన్నారు.

'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం'



నవతెలంగాణ-సూర్యాపేట

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపి రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాధకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పని చేయాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొంతవరకైనా ఒక గంట ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. లేనిచో ఉబకాయం, బద్ధకం, నీరసం, మధు మేహం, బిపి, క్యాన్సర్, కీళ్ల నొప్పులు మొదలగు వంటి రోగాలకు గురి కావలసి వస్తుందన్నారు. వాటికి దూరంగా ఉండాలంటే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు యోగాతో పాటు సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతామని తెలిపారు. మన ఆరోగ్యం మీద మనకు తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పాత సామెత నూటికి నూరు పాళ్ళు నిజం కావాలంటే యోగా చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితులలోఏ భయం లేకుండా ఏదైనా తినగలగడం దాన్ని జీర్ణించుకో గలగడం, హాయిగా నిద్రపోవడ మే మనిషికి నిజమైన ఆస్తి అని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్న వారే అదృష్టవంతులనీ, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం యోగా నిత్య సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో శ్రీ పాదభాస్కర చారి, వీ .లింగయ్య, వేల్పుల సుధాకర్ ,ఓ లింగయ్య ,బాణాల శ్రీనివాస్, మంజుల, పద్మ, గోరంట్ల శ్రీనివాస్, మొదలగు సాధకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రంలో తగిన ఏర్పాట్లు చేయకపోవడంపై షోకాజ్ నోటీసు జారీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా లోని మోత్కూర్ మండలం పాటి మట్ల గ్రామంలో మోత్కూర్ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మే నేజర్ పి.వెంకటేశ్వర్లు పాటిమట్ల గ్రామ సంఘం ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయకపోవడంపై యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఓ టి నాగిరెడ్డి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. వివరాలను పరిశీలించగా మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామ సంఘం తరపున నిర్వహించనున్న ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి హాజరు కాగా, కొను గోలు కేంద్రంలో సరియైన రీతిలో ప్రభుత్వం నిర్దేశించిన సౌకర్యాలు ఏర్పాటు చేయక పోవడంలో విఫలం చెంది నందున, ఏర్పాట్లు కల్పిం చడంలో నిర్లక్ష్యంవహించి నందుకుగాను కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు, 24 గంటల లోపు లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని, లేనిపక్షంలో సెర్ప్ హెచ్ఆర్ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

నవతెలంగాణ-బీబీనగర్

మండలవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుమారు ఐదు వేల ఉద్యోగాలు ఈనెల 13 ఆదివారం నాడు మండల కేంద్రంలో భారీ ఉద్యోగ జాబ్ మేళా నిర్వహిం చినట్లు యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఐటి,ఫార్మా, బ్యాంకింగ్, హాస్పిటలిటి, నర్సింగ్, రిటైల్, ఎఫ్ఎంసిజి, మేనే జ్మెంట్‌తో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యంతో కూడిన నైపుణ్యం లేని ఉద్యోగాలు అందించబడునని తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు ఉద్యోగమేల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పుల శ్రీధర్, మండల ప్రధాన



కార్యదర్శి కడెం పాండు,మాజీ వార్డు సభ్యుడు రవి, ఎస్టీ మోర్చా నాయకులు బిచ్చ,బాలు,గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్,శ్రీను, వెంకట్,నరసింహ, గణేష్, శ్రావణ్ పాల్గొన్నారు.